క్లుప్తంగా

గ్రామ కమిటీ ఎన్నిక


నరేందర్, అధ్యక్షుడు

మంగపేట: మండలంలోని తిమ్మంపేట పెరిక సంఘం(పురగిరి క్షత్రియ) నూతన గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన దంతెనపల్లి నరేందర్, ఉపాధ్యక్షుడిగా బొలుగొద్దు సందీప్, ప్రధాన కార్యదర్శిగా ఆకిరెడ్డి లక్ష్మీనర్సయ్య, సహాయ కార్యదర్శిగా శానం నవీన్, కోశాధికారిగా చిలకమర్రి లక్ష్మయ్య, కమిటీ సభ్యులుగా దంతెనపెల్లి పురుషోత్తం, ఆక వెంకట్రావు, దంతెనపెల్లి భద్రయ్య, డిడ్డి విజయ్, పూజరి సురేందర్, చిలకమర్రి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పూజారి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ



వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో దోమలమందు పిచికారీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మధుకర్ మాట్లాడుతూ దోమల మందు పిచికారీని మండలంలోని అన్ని పంచాయతీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది దుర్గారావు, కోటి రెడ్డి, శ్రీనివాసరావు, కన్యకుమారి, తదితరులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



ములుగు రూరల్: ములుగు మండలం కాసీందేవిపేట గ్రామానికి చెందిన రియాజ్ ఇటీవల మృతిచెందగా టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ మెకానిక్‌లు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.29,100 అందించారు. వారి వెంట రామప్ప మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ పాషా, పట్టణ అధ్యక్షుడు అంకూష్, కోశాధికారి బొర్రా పాషా, నరేష్, నరేందర్ తదితరులు ఉన్నారు.

పరామర్శ



ములుగు రూరల్: ములుగు మండలం చిన్న గుంటూర్‌పల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మేకల సంజీవ కుమారుడు రిషివర్ధన్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ మేరకు బుధవారం రిషివర్ధన్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ములుగు, మంగపేట మండల అధ్యక్షులు ప్రవీణ్, కుడుముల లక్ష్మీనారాయణ, జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్‌రాంనాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, మధు, మహేష్, ముకుందం, సమ్మయ్య, శ్రీహరి, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ బోల్తా



ఏటూరునాగారం: వెంకటాపురం నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఇసుక లారీ మండలంలోని రొయ్యూర్ వద్ద 163 జాతీయ రహదారిపై టైర్ ఫంక్చర్ కావడంతో ఒకవైపు లాక్కెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ సైదులుకు స్వల్పగాయాలయ్యాయి. అతడిని సామాజిక ఆస్పత్రికి తరలించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిట్యాల: మండలంలోని మానేరు వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను సెకండ్ ఎస్సై ఎండీ.షాఖాన్ బుధవారం పట్టుకున్నారు. మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన హట్కర్ రాకేష్ ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తుండగా కొత్తపేట శివారులో పట్టుబడినట్లు ఆయన తెలిపారు. దీంతో ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది సురేందర్, నవీన్, లింగన్న పాల్గొన్నారు.

రైతన్నకు కొండంత అండ కాంగ్రెస్

● కాంగ్రెస్ అనుబంధ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య


మంగపేట : వైఎస్సార్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంగపేట: రైతన్నకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కొండంత అండగా ఉంటుందని కాంగ్రెస్ అనుబంధ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను నిరసిస్తు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంని వైఎస్సార్ సెంటర్ వద్ద బుధవారం గంటన్నర పాటు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రజల నుంచి పెరుగుతున్న ఆదరణ చూసి ఎక్కడ జరుగబోయే ఎన్నికల్లో తాము ఓటమి పాలవుతామోననే భయంతో రైతుల పక్షాన అండగా నిలిచే పార్టీపై, నాయకులపై అర్థంలేని ఆరోపణలు చే యడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల కమిటీ నాయకులు పూజారి సు రెందర్, జగన్‌మోహన్‌రెడ్డి, కిశోర్, వెంకటేశ్వర్లు, నా గేంద్ర బాబు, మైబూబ్‌ఖాన్, కాంతారావు, శ్యా మ్‌లాల్, నరేష్, రాంరెడ్డి, పవన్, పాల్గొన్నారు.

రేవంత్ వ్యాఖ్యలను వక్రీకరించడం సిగ్గుచేటు

ఎస్ఎస్‌తాడ్వాయి: ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ నాయకులు వక్రీకరించడం సిగ్గు చేటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ నాయకులు వక్రీకరించడాన్ని నిరసిస్తూ బుధవారం స్థానిక జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు అనంతరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముజఫర్‌హుస్సేన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లాలయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, సర్పంచ్‌లు సునీల్ దొర, నరసింహస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రవికుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని స్థానిక పీఏసీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు అన్నారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీ గార్లపాటి రవి, చిడెం సాంబశివరావు, పుప్పాల ఈశ్వరావు, వేల్పూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: బీఆర్‌ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తోందని, 12 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదన్న విషయం ఏ సబ్ స్టేషన్ వెళ్లినా తెలుస్తోందని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు, ములుగు అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రధాన రోడ్డుపై బీఆర్‌ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, మైనార్టీ జిల్లా సెల్ అధ్యక్షుడు ఆయూబ్, మండల మైనార్టి సెల్ అధ్యక్షుడు సిరాజ్, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, ఖలీల్, రాధిక, అరుణ, మానస, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.


ఎస్ఎస్‌తాడ్వాయి : రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


వెంకటాపురం(కె)లో..

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా రాస్తారోకో


ఏటూరునాగారం : బస్టాండ్ వద్ద ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


వెంకటాపురం(కె)లో..


వాజేడు : ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


ఎస్ఎస్‌తాడ్వాయిలో..

ఏటూరునాగారం : కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందజేస్తుంటే పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కేవలం మూడు గంటల ఉచిత విద్యుత్ సరిపోతుందని అనడం సిగ్గుచేటు అని, ఇలాంటి వారిని రైతులు తెలంగాణ ద్రోహిగా చూడాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ అన్నారు. రేవంత్‌రెడ్డి వాఖ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, మల్లారెడ్డి, అల్లి శ్రీను, ఖాజాపాషా, చంద్రబాబు, సప్పిడి రాంనర్సయ్య, ముత్తేష్, సురేష్, చిన్ని, బట్టు రమేష్, తిరుపతమ్మ పాల్గొన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి : రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, మాజీ మండల అధ్యక్షుడు మోహన్‌రావు, చంద్రయ్య, సర్పంచ్ నాగేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ ఇంద్రాసేనారెడ్డి, నాయకులు చల్లా రజినికర్‌రెడ్డి, వసంతరావు, సలేందర్, పాల్గొన్నారు.

వాజేడు : రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాంబాబు, కార్యదర్శి మురళి, అధికార ప్రతినిధి దామోదర్, శాంతమూర్తి, లక్ష్మీనారా యణ, నాగేశ్వరావు, ప్రసాద్, ముత్తయ్య, శివాజీ, తోట శ్రీను ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



ములుగు రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు


మంగపేట : ఉన్నత పాఠశాలను బంద్ చేయిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు


ఏటూరునాగారం: మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ములుగు రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకరవి అన్నారు. బుధవారం బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం సకాలంలో అందించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుగులోత్ రమేష మోరె లక్ష్మణ్, సాయి చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మంగపేట: ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిద్దు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పాఠ్యపుస్తకాలు అందించి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాం అందించాలన్నారు. స్కావెంజర్లను నియమించాలన్నారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటి కప్పుడు గుర్తించి సకాలంలో పరిష్కరించాలని లేని పక్షంలో ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వంశిరెడ్డి, పూర్ణ, రాకేష్, స్నేహకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేజీ టూ పీజీ ఉచిత విద్య అందించాలి

ఏటూరునాగారం : తెలంగాణ రాష్ట్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బుధవారం బంద్‌కు పిలుపునిచ్చారు. పాఠశాలలను కొంత మంది బంద్ చేయకపోతే అందులో భాగంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర ధనుష్, బట్ట స్వామి మాట్లాడుతూ బంద్‌కు సహకరించిన ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల యజమాన్యానికి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 5100 కోట్ల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని, సంక్షేమ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనకై సరిపడా నిధులు కేటాయించాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టుల్లో రెగ్యులర్ అధికారులతో నియమించాలన్నారు. కార్యక్రమంలో ఉమేష్, సూర్య, రాజేష్, అరవింద్, కిరణ్ పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె


ఏటూరునాగారం : సమ్మెలో మాట్లాడుతున్న చిటమట రఘు

వాజేడు: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వమే తక్షణమే పరిష్కరించాలని పంచాయతీ కార్మిక సంఘం నాయకులు సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయపరమైన 17 డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అర్హతను బట్టి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జీవో 60 ప్రకారం కార్మికులకు కనీస వేతనం చెల్లించాలన్నారు. సమ్మెకు బహుజన సమాజ్‌వాదీ పార్టీ జిల్లా నాయకులు తడికల శివకుమార్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(కె): పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయు మండల కార్యదర్శి కట్ల నర్సింహాచారి అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రంజిత్, తాటి శ్రీను, దేవర కొండ లక్ష్మణరావు, సమ్మయ్య, అనూష, బుచ్చిబాబు, విజయబాబు తదితరులు ఉన్నారు.

మంగపేట: సమ్మెనుద్దేశించి జేఏసీ జిల్లా కమిటీ సభ్యుడు చీకుర్తి కొమిరెల్లి మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల న్యాయపరమైన 17 డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం దారుణ మన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు దశరథం, నర్సింహారావు, శ్రీనివాస్, రవి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం : పంచాయతీ కార్మికుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మల్టిపర్పస్ వర్క్స్ 51 జీఓను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జీపీ కార్మికులు చెప్పటిన సమ్మె 7వ రోజుకు రావడంతో కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ 60 జీఓను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న, వార్డు సభ్యులు మానస, హన్మంతు, నాయకులు రాధిక, ఎల్లయ్య, దేవేందర్, లాలయ్య, నర్సింగరావు, కొప్పుల శ్రీను, గౌస్, రమేష్, ఖలీల్, జీపీ కార్మికులు పాల్గొన్నారు.


వాజేడు : సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు


వెంకటాపురం(కె) : ర్యాలీ చేస్తున్న జీపీ కార్మికులు


మంగపేటలో...

కార్మికులను శ్రమదోపిడీ చేస్తున్న ప్రభుత్వం


అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ములుగు రూరల్: తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలో విద్యాశాఖ కార్యాలయం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించాల్సిన కార్మికులు సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. సీఎం కేసీఆర్ జీఓ 8ని విడుదల చేసి ఐదు నెలలు గడుస్తున్నా అమలు చేయకపోవడం విడ్డురంగా ఉందన్నారు. కార్మికులు తమ స్వంత డబ్బులతో విద్యార్థులకు భోజనాలు అందిస్తే ప్రభుత్వం బిల్లు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో రమ, రాజకుమారి, శోభ, సరోజన, ఉమా, ఫర్వీనా, పోచమ్మ, ప్రమీల, రమణ, శ్రీనివాస్,సరిత, విజయ, భారతి, కమల పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే సంగతులు



కన్నాయిగూడెం: మండలంలోని ముప్పనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బోరుగూడెం వెళ్లే ప్రధానరహదారిపై గుంత పడి ప్రమాదకరంగా మారింది. కొన్ని రోజుల నుంచి మండలంలో కురుస్తున్న వర్షాలతో భూమి తడిసి కిందికి దిగబడి గుంత ఏర్పడింది. అది ప్రమాదాలకు నిలయంగా తయారైంది. ప్రధాన రోడ్డు ఆనుకొని మండలంలో గత సంవత్సరంలో జియో కేబుల్ పనులను గుత్తేదారు చేపట్టారు. ఆ గుంతలను సరిగా పూడ్చకపోవడంతో భూమితడిసి దిగువకు కుంగి రోడ్డుపై రంధ్రం ఏర్పడిందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ గుంతకు సమీపంలో పెట్రోల్ పంపు ఉండడంతో నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రయాణికులు అంటున్నారు. రాత్రి సమయంలో గమనించకుండా ప్రయాణం చేస్తే ప్రమాదానికి గురవుతారని ప్రజలు చెబుతున్నారు. వెంటనే రోడ్డుపై పడ్డ రంధ్రానికి మరమ్మతులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వెంకటాపురం(కె): సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మరికాల గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. గ్రామంలో మురుగునీరు నిల్వలేకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. అనంతరం 28 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది జ్యోతి, ఆదిలక్ష్మి, సూర్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ


విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అన్నారెడ్డి

మొగుళ్లపల్లి: మండలంలోని ముల్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక సర్పంచ్ చదువు అన్నారెడ్డి బుధవారం టై,బెల్టులు పంపిణీ చేశారు. వి ద్యార్థులందరూ శ్రద్ధతో చదివి తల్లిదండ్రులకు, గ్రా మానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. గ్రామాభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి, వి ద్యార్థుల ఉన్నతికి తాను ఎల్లప్పుడూ కృషిచేస్తాని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుడు కోడెపాక రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్

● ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

ములుగు రూరల్: ఆగి ఉన్న లారీని ద్విచక్రవాహనం ఢీకొట్టిన సంఘటన గోవిందరావుపేట మండలం చల్వాయి సమీపంలో బుధవారం రాత్రి 10.40 సమయంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన సృజన్, శ్రీహన్ష్‌లు ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై ఏటూరునాగారం నుంచి హనుమకొండ వైపునకు వెళ్తుండగా చల్వాయి సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టడంతో సృజన్ (25) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీహన్ష్‌కు తీవ్రగాయాలు కావడంతో ములుగు ఏరియా ఆస్పత్రికి 108 వాహనంలో తరలించామని తెలిపారు. సృజన్ మృతదేహం ములుగు ఆస్పత్రికి తరలించినట్లు తెలి పారు. సంఘటన స్థలాన్ని ఎస్సై కర్ణాకర్‌రావు పరిశీలించారు.

పోడు పట్టాల పంపిణీ


పట్టాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

మహాముత్తారం: ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం గ్రామాల్లో గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులను గుర్తించి అధికారులతో సర్వే చేయించింది. అనంతరం వారికి పోడు పట్టాలను పంపిణీ చేసింది. అందులో భాగంగా బుధవారం మండలంలోని పెగడపల్లి, జీలపల్లి గ్రామపంచాయతీల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వం సరఫరా చేసిన పోడు పట్టాలను గిరిజన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.